మహాజాతర
మన జాతర - మన మేడారం
నమస్తే తెలంగాణ
శనివారం 24 ఫిబ్రవరి 2024 వరంగల్ III

నీళ్ల డ్రమ్ముల వద్ద ఇదీ దుస్థితి



## తాగునీటి నిర్వహణ అస్తవ్యస్తం

ఏటూరునాగారం : మేడారంలో తాగునీటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. తల్లుల ప్రవేశ ద్వారం-1 వద్ద ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఏర్పాటు చేసిన తాగునీటి సెంటర్ వద్ద డ్రమ్ముల్లో నీరు అపరిశుభ్రంగా ఉంది. క్యూలైన్లో నిల్చున్న భక్తులకు కనీసం నీరు అందించేవారు లేరు. డ్రమ్ముల్లో దుమ్ము, చెత్త పడకుండా కనీస జాగ్రత్తలు కూడా తీసుకోలేదు. ఆ నీరు తాగడమేమో గానీ రోగాలు రావడం మాత్రం ఖాయమని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్యూలైన్ల వద్దే ఇలా ఉంటే జాతర పరిసరాల్లో పరిస్థితి ఏమిటని భక్తులు వాపోతున్నారు.



### మేడారంలో 'గాంధీ'

పొట్టకూటి కోసం ఓ వ్యక్తి పాట్లు



## రోడ్లపై దుకాణాలు తీయకుంటే ఎట్ల?

మంగపేట: భక్తుల రద్దీ పెరగడంతో శుక్రవారం సమ్మక్క - సారలమ్మ గద్దెల పరిసరాల్లో రోడ్లపై దుకాణాలను తొలగించాలని ఆదిలాబాద్ ఎస్పీ గౌస్‌ఆలం వ్యాపారులను ఆదేశించారు. గద్దెల నుంచి చిలుకలగుట్ట, జంపన్నవాగు, బస్టాండ్‌కు వెళ్లే రోడ్లపై ఇరువైపులా ఏర్పాటు చేసిన కొబ్బరికాయలు, పూజా సామగ్రి, ఇతర దుకాణదారులతో మాట్లాడారు. 108 వంటి అత్యవసర సేవలకు, ప్రజాప్రతినిధులు రావడంతో కొద్దిసేపు దర్శనాలు నిలిపి వేస్తుండడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా వ్యాపారులు నిర్లక్ష్యం వహించడంతో ఎస్పీ వారిపై ఆగ్రహించారు.

## జాతరలో జీసీసీ స్టాల్

ఏటూరునాగారం : మేడారంలోని సమ్మక్క-సారలమ్మ ప్రధాన గేటు సమీపంలో జీసీసీ ఆధ్వర్యంలో విక్రయ కేంద్రం ఏర్పాటు చేశారు. గిరిజనులకు వివిధ రకాల వస్తువులు అందజేసేందుకు ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు బ్రాంచ్ మేనేజర్ దేవ్ తెలిపారు. కొబ్బరి, బెల్లం, తేనె, ఇతర కిరాణ సామగ్రి విక్రయిస్తున్నట్లు తెలిపారు. వ్యాపారమే లక్ష్యంగా కాకుండా గిరిజనులకు సేవ చేయడంలో భాగంగా జీసీసీ ఉత్పత్తులను విక్రయిస్తున్నామని, మరో రెండు రోజుల పాటు కేంద్రం ఉంటుందని దేవ్ తెలిపారు.



జీసీసీ ఏర్పాటు చేసిన విక్రయ కేంద్రం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్

## వైద్య సేవలపై డీహెచ్ ఆరా

ఏటూరునాగారం : మేడారంలోని ప్రధాన వైద్యశాలను హెల్త్ డైరెక్టర్ రవీంద్రనాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. కేంద్రం ఆవరణలో కరపత్రాలను ఆవిష్కరించారు. భక్తులు పెరుగుతున్నందున సేవలను మరింత పెంచాలని డీఎంహెచ్‌వో అప్పయ్యను ఆదేశించారు. కరపత్రాల ఆవిష్కరణలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లులకు కోడితో మొక్కులు చెల్లించుకుంటున్న గిరిజన పూజారి



## ముగిసిన ఆదివాసీ సమ్మేళన పూజలు

మంగపేట : మేడారం జాతరలో మూడు రోజులుగా జరిగిన ఆదివాసీ గిరిజన ఇలవేల్పుల సమ్మేళన పూజలు శుక్రవారం ముగిశాయి. సమ్మక్క-సారలమ్మ మ్యూజియం వెనక ప్రతిష్ఠించిన ఇలవేల్పుల(కుల దైవాలు)కు కులపెద్దలు, పూజారులు సంప్రదాయ పూజలు చేశారు. వివిధ గోట్లకు చెందిన రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల గిరిజనులు తమ కుల దైవాలైన ఇలవేల్పులతో డోలు వాయిద్యాల నడుమ నృత్యం చేశారు. అనంతరం తమ ఆచారం ప్రకారం మద్యం ఆరబోసి, ఆహార పదార్థాలను నైవేద్యంగా పెట్టారు. గుగ్గిలంతో ధూపం వేసి, కోళ్లను సమర్పించి మొక్కులు అప్పజెప్పారు. దీంతో ఆదివాసీల ఇలవేల్పుల సమ్మేళన పూజలు ముగిసినట్లు సమ్మేళన కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ తెలిపారు.

### ఇంకెంత సేపు?



దర్శనం క్యూలైన్‌లో నిరీక్షించి పోల్స్‌పై కూర్చున్న భక్తులు



### ఓ కునుకు తీద్దాం

మేడారం జాతరలో అలసిపోయి కునుకు తీస్తున్న చిరువ్యాపారి

### ఏం మందు కావాలి



కోయ దొరతో మూలికా వైద్యం చేయించుకుంటున్న భక్తులు



జంపన్నవాగులో చిన్నారికి పుణ్యస్నానం

### అవ్వకు ఆసరా



వృద్ధురాలిని భుజాలపై మోసుకెళ్తూ..

## కాసేపు రిలాక్స్ అవుదాం..



విలేజ్ హట్‌లో విశ్రాంతి తీసుకుంటున్న భక్తులు

మంగపేట : మేడారంలో గిరిజన మ్యూజియం ఆవరణలో మట్టి గోడలు, పైకప్పుగా గుట్టగడ్డితో విలేజ్ హట్స్‌ను ప్రదర్శన కోసం నిర్మించారు. సమ్మక్క-సారలమ్మల దర్శనం కోసం శుక్రవారం గంటల తరబడి క్యూలో ఉండి అలసిపోయిన భక్తులు విలేజ్ హట్స్‌కు చేరుకొని లోపల చల్లగా ఉండడంతో సేద తీరుతున్నారు.



కోడి మొక్కు చెల్లించిన తర్వాత కూర వండుతున్న వృద్ధురాలు

## ఎక్కడి వాహనాలు అక్కడే..!

తాడ్వాయి : భక్తులను తిరుగు ప్రయాణంలో గమ్యం చేర్చేందుకు బస్సులు పెద్ద సంఖ్యలో రావడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. మేడారం బస్టాండ్‌లో శుక్రవారం రాత్రి బస్సులు వేల సంఖ్యలో నిలిచిపోయాయి. దీంతో మేడారం నుంచి తాడ్వాయి వరకు బస్సులు వెళ్లడానికి కనీసం మూడు గంటల సమయం పట్టింది.

